APEPDCL
ఏపీఈపీడీసీఎల్

**Eastern Power**
**Distribution Company of A.P. Ltd**
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

**Corporate Communication Wing**
Seethammadhara,
Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

<u>పత్రికాప్రచురణార్థం</u>

# ఏపీఈపీడీసీఎల్ కార్యాలయాన్ని సందర్శించిన ఏపీ ట్రాన్స్‌కో జె.ఎం.డి

ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ కార్పొరేట్‌కార్యాలయాన్ని ఏపీ ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మానవ వనరుల విభాగం (జె.ఎం.డి.,(హెచ్.ఆర్.డి.)) అజయ్ జయన్, ఐ.ఏ.ఎస్., బుధవారం సాయత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎన్.గుల్జార్ సంస్థలో ప్రారంభించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అమలుచేస్తున్న కార్యక్రమాలను ఆయనకు చూపించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో అమలు చేస్తున్న ఐఏఎంఆర్ **(Intelligent Automatic Meter Reading (IAMR) system)** పనిచేసేవిధానాన్ని ఆయన తెలియజేశారు. సంస్థ విద్యుత్ పంపిణి పర్యవేక్షణ మరియు సమచారాన్ని నిక్షిప్తంచేయడానికి ఉపయోగపడే స్కాడా (Supervisory Control And Data Acquisition (SCADA)) విధానం పనిచేస్తున్నతీరును ఆయన పరిశీలించారు. నంతరం కార్పొరేట్ కార్యలయం అవరణలో విద్యుత్ బిల్లుల వసూలుకోసం అమలుచేస్తున్న ఏటీపి (ఎనిటైం పేమెంట్ మెషిషన్) ను పరిశీలించారు. మిషెన్ పనిచేసే విధానాన్ని అధికారులను అడిగితెలుసుకున్నారు. నగరంలోని సిరిపురం ఉడా ఉ ద్యోగ భవన్‌లో ఉన్న విద్యుత్ వినియోగదారుల కాల్ సెంటర్‌ను సందర్శించారు. ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెప్సాన్స్ ) విధానంతో పనిచేస్తున్న 155333 కాల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్న సేవలను అభినందించారు.

## ట్రాన్స్ కో పనుల సమీక్ష.....

కార్పొరేట్ కార్యాలయం సందర్శన సమయంలో ఏపి ట్రాన్స్ కో ఏపీఈపీడీసీఎల్ సంయుక్తంగా చేపడుతున్న పనులపై జెఎండి అజయ్ జైన్ సమీక్షించారు. విశాఖపట్నంలోని ఏపి ట్రాన్స్ కో సీజీఎం టిఎల్ అండ్ ఎస్ఎస్ టి.రమేష్‌తో పలు విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం పనులు సమీక్షించారు. సమీక్షా సమావేశంలో సంస్థ డైరెక్టర్లు వి.సూర్యణారాయణ, హెచ్.వై.దొర, వై.నారాయణ, పి.హరిప్రసాద్‌లు,సీజీఎంలు బి.రమేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఫోటోఫ కార్పరేట్ కార్యాలయంలో స్కాడా పనితీరును పరిశీలిస్తున్న ఏపి ట్రాన్స్ కో జెఎండి అజయ్ జైన్, పనితీరు వివరిస్తున్న ఏపీఈపీడీసీఎల్ అధికారులు

***To***
***The bureau chief/Staff Reporter,***
***Press/Electronic Media,***
***Visakhapatnam.***

(K.V.R.Prasad)
Dy.General Manager-Corporate Communication,
APEPDCL/Corporate Office,Visakhapatnam.